తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

ఆదివారం, జులై 13, 2025 | సంపుటి-1 సంచిక-213 పేజీలు- 12

The Largest Readers Local Digital Daily


## భోనం.. భోగం..



- తెలంగాణ సంప్రదాయం
- ఆషాడ మాస బోనాలు
- అలంకరణకు సిద్ధమైన గ్రామదేవతల ఆలయాలు
- గ్రామాలలో మైకుల హోరు

5

బోనాలంటే ఒకరోజు పండగ కాదు. నెల రోజులు నిర్వహించే సంప్రదాయ సంబరం. అట్టహాసంగా అమ్మవారిని పూజించే క్రతువు. పేద, ధనిక తారతమ్యాలు లేకుండా అందరూ కలిసి ధూంధాంగా జరిపే వేడుక. ప్రకృతి వైపరీత్యాలు, వ్యాధులు, అనుకోని విపత్తుల నుంచి రక్షించమని గ్రామ దేవతలకు మొక్కుకుని బోనం సమర్పించడం ఆచారం. తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని చాటే ఉత్సవాలివి.

(సిరి న్యూస్ గుమ్మడిదల)




## పట్టణాలకు న్యాయం

# పల్లెలకు అన్యాయం?

### తెరమీదికి ఇద్దరు పిల్లల నిబంధన

- స్థానిక ఎన్నికల్లో చర్చనీయాంశంగా నిబంధన
- ఆమెదం తెలుపని రాష్ట్ర కేబినేట్
- సడలింపుపై తేల్చని కాంగ్రెస్ సర్కార్
- ఆశావహులకు నిరాశ తప్పదా ?
- గతంలో మున్సిపల్, జీహెచ్ఎంసీ ఎన్నికలకు సడలింపు
- గ్రామీణ ఎన్నికల్లో సడలించాలని విజ్ఞప్తులు

వివరాలు 3 లో

తెలంగాణలో త్వరలో మరో ఎన్నికల నగరా మోగనుంది. స్థానిక సంస్థల ఎన్నికలకు సర్కార్ సిద్ధమవుతోంది. గత ఏడాది ఫిబ్రవరిలో సర్పంచ్, జూన్‌లో ఎంపీటీసీలు, జడ్పీటీసీల పదవీ కాలం ముగిసింది. ప్రస్తుతం గ్రామ పంచాయితీల్లో ప్రత్యేక అధికారులు పాలన సాగిస్తున్నారు. అయితే సర్పంచ్‌గా పోటీ చేసే ఆశావాహులు ఇప్పటికే గ్రామాల్లో పాగా వేశారు. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. మంచీ చెడులకు హాజరై.. స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్త మవుతున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన తెరమీదికి వస్తోంది.. ఆశావహులకు ముగ్గురు పిల్లల నిబంధన ఆశనిపాతంగా మారుతోంది..రేవంత్‌రెడ్డి సర్కార్ ఇద్దరు పిల్లల నిబంధనను కొనసాగించాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. ఈ నిబంధనను మార్చాలని వచ్చిన ప్రతిపాదనలను తెలంగాణ కేబినెట్ తిరస్కరించింది. పాత నిబంధననే కొనసాగించాలని పంచాయతీరాజ్ శాఖను ఆదేశించింది...అయితే మంత్రులు మాత్రం నిబంధన సడలింపు ఉంటుందని చెబుతున్నా ఇప్పటి వరకు ప్రభుత్వం నుండి ఎలాంటి స్పష్టత రాలేదు. ఇకనైనా ఇద్దరు పిల్లల నిబంధనను సడలించాలని పలువురు ఆశావహులు కోరుతున్నారు.

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)



## నిస్వార్థ ప్రజా సేవకుడు

# గుణ్ణపు మచ్చేందర్

### నారాయణఖేడ్ అభివృద్ధి ఆయన సంకల్పం

- జీఎంఆర్ ఫౌండేషన్ సేవలకు అడుగడుగున ప్రజల నీరాజనం
- సేవా కార్యక్రమాలతో ప్రజల మన్ననలు
- నేడు మచ్చేందర్ జన్మదినం సందర్భంగా సిరి ప్రత్యేక కథనం

2







4

# కేసీఆర్‌తోనే పూర్వ వైభవం

### రేవంతు పాలనలో ప్రజలు విసిగిపోయారు

- వర్షాలు రాక చేనులు ఎండుతున్నాయి
- ఈసారి వర్షపాతం లోటు కనిపిస్తుంది
- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

తెలంగాణకు పూర్వ వైభవం రావాలంటే మళ్ళీ కేసీఆర్ పాలన రావాలని, అభివృద్ధి కోసం కేసీఆర్ రావాలి అనే నినా దంతో ముందుకు వెళ్దామని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి ఏమో మోటార్లు ఆన్ చేయకుండా రాజకీయాలు చేస్తుం దని, రేవంత్ పాలనలో ప్రజలు విసుగు చెందుతు న్నారన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని ఊరికే బద్నాం చేస్తున్నారని, మేడిగడ్డ బ్రిడ్జి పైన లారీలు, మోటర్లు నడుస్తున్నాయని, ఒకవేళ మేడిగడ్డ మొత్తానికే కూలితే మోటర్లు లారీలు ఎందుకు నడుస్తు న్నాయని ప్రశ్నిం చారు.

-సిద్దిపేట ప్రతినిధి (సిరి న్యూస్)

# నిస్వార్థ ప్రజా సేవకుడు
# గుఱ్ఱపు మచ్చేందర్

## నారాయణఖేడ్ అభివృద్ధి ఆయన సంకల్పం





- జీఎంఆర్ ఫౌండేషన్ సేవలకు అడుగడుగున ప్రజల నీరాజనం
- సేవా కార్యక్రమాలతో ప్రజల మన్ననలు
- నేడు మచ్చేందర్ జన్మదినం సందర్భంగా సిరి ప్రత్యేక కథనం

**నారాయణఖేడ్, జులై 12 (సిరి న్యూస్):** నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండలంలోని మార్డి గ్రామానికి చెందిన గుఱ్ఱపు అంజయ్య, గుఱ్ఱపు సుశీల దంపతులకు గుఱ్ఱపు మచ్చేందర్ జన్మించారు. బాల్యంలో తల్లిదండ్రుల వెంట ఉండి వారి ద్వారా ఆధ్యాత్మిక సామాజిక కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను, సామాజిక స్పృహను నేర్చుకోనగలిగారు. మారుమూల గ్రామీణ వ్యవసాయ కుటుంబంలో జన్మించిన కారణంగా గ్రామీణ ప్రాంతంలోని ప్రజల, వ్యవసాయ దారుల కష్టసుఖాలను, సాధకబాధకాలను తెలుసుకోవడంతో పాటు తల్లిదండ్రుల సామాజిక స్పృహను చూస్తూ పెరిగారు. 2023 ఎన్నికలలో మహా రెడ్డి భూపాల్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీకి మద్దతుగా పని చేశారు. 2024 లో జహీరాబాద్ పార్లమెంటు అభ్యర్థిగా ఏ.ఐ.ఎఫ్.బి పార్టీ టికెట్ తో పోటీ చేశారు. ఆ సందర్భంగా పార్లమెంట్ నియోజకవర్గం మొత్తం పర్యటించి నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను చూసి నియోజకవర్గ ప్రజలకు తనవంతు సహాయ సహకారాలు అందించడానికి జీఎంఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపించారు.

**సామాన్య రైతు కుటుంబంలో పుట్టి.. కష్టసుఖాలు చిన్నతనం నుండి గుర్తెరిగి.. దేశ సంస్కృతి సంప్రదాయాల పట్ల గౌరవం పెంచుకుని.. ప్రజా సేవలో ఎంతో తృప్తి ఉందని భావించి ఎన్నో సామాజిక కార్యక్రమాలు అందిస్తూ ముందుకు సాగుతున్నారు గుర్రపు మచ్చేందర్... సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మారుమూల గ్రామంలో జన్మించిన మచ్చేందర్ జిఎంఆర్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నారు.. తెలంగాణ ఉద్యమంలో పాలు పంచుకుంటూ రాజకీయంగా అంచలంచలుగా ఎదుగుతూ ముందుకు సాగుతున్నారు.. ఆదివారం ఆయన పుట్టినరోజు సందర్భంగా సిరి అందిస్తున్న ప్రత్యేక కథనం..**

లక్ష్యం : ఆయన శక్తిసామర్థ్యాలను ఉపయోగించి నారాయణఖేడ్ ప్రజల యొక్క ఆర్థిక సామాజిక స్థితిగతులను మెరుగుపరచడానికి నిర్విరామంగా కృషి చేస్తూ, తద్వారా బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయడంలో ఆయన పాత్రను పోషిస్తూ, ఆయన యొక్క పూర్తి సమయాన్ని పార్టీ కొరకు కేటాయించాలని ఆయన లక్ష్యం. కేసిఆర్, కేటీఆర్, హరీష్ రావు మార్గదర్శకులుగా చేసుకొని టీఆర్ఎస్ పార్టీలో పని చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాను.

### రాజకీయ ప్రస్థానం:

అమెరికాలో ఉంటూ 2009 నుంచి 2014 వరకు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అన్ని రకాల ఆందోళనలు, నిరసన కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నాను. 2011లో మార్డి పీఏసీస్ చైర్మన్ కావడానికి ఆయన తమ్ముడికి అన్ని రకాల సహాయ సహకారాలు అందించారు. 2014 జెడ్పిటిసి ఎన్నికలలో మరియు 2016 నారాయణఖేడ్ ఉపఎన్నికల్లో ఆయన కుటుంబం ద్వారా ఆయన వంతు సహాయ సహకారాలు అందించారు. 2018 ఎన్నికలలో మహారెడ్డి భూపాల్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యేందుకు ఆయన కుటుంబం కృషి చేసింది. 2019లో స్థానిక సంస్థల ఎన్నికలలో అమ్మను ఎంపీటీసీగా గెలిపించుకున్నారు. కల్హేర్ మండలం ఎంపీపీగా సేవలు అందించారు.

### నా తల్లిదండ్రులే నాకు ఆదర్శం : గుఱ్ఱపు మచ్చేందర్, జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్

**పేద మధ్యతరగతి కుటుంబంలో జన్మించి ప్రజలకు తల్లిదండ్రులు అందించిన సేవలను చూసి వారిని ఆదర్శంగా తీసుకొని నా జీవితం ప్రజాసేవకే అంకితం చేశా. కేసీఆర్ ఆశీస్సులతో కేటీఆర్, హరీష్ రావు అడుగుజాడల్లో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా. ఎల్లప్పుడు ఖేడ్ నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటా. జీఎంఆర్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు అందిస్తా.**








### సేవాకార్యక్రమాలు :


అనేకమంది పేద విద్యార్థులు ఇంజనీరింగ్ చదువుకోడానికి సహాయం చేశారు. అనేకమందికి అమెరికాలో ఉద్యోగాలు ఇప్పించి, ప్రాజెక్టులు పెట్టుకోవడానికి ప్రోత్సహించి,చాలామంది విద్యార్థులు ఎంఎస్ చదువుకోవడానికి చదవడానికి ప్రోత్సహించారు.ప్రస్తుతం గుఱ్ఱపు మచ్చేందర్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి, ఫౌండేషన్ ద్వారా పేద ప్రజలకు నిత్యవసర వస్తువులు పంపిణీ, ప్రభుత్వ పాఠశాలలకు సహాయం, పేద ప్రజలకు విద్య, వైద్యం కొరకు ఆర్థిక సాయం చేస్తూ ప్రజలతో మమేకమై సేవలందిస్తున్నారు. నారాయణఖేడ్ యొక్క భౌగోళిక సామాజిక పరిస్థితులపై పూర్తిగా అవగాహనకు వచ్చిన తర్వాత బీఆర్ఎస్ పార్టీని వేదికగా చేసుకొని ఆయన శక్తి సామర్థ్యాలకు తగ్గట్లుగా నారాయణఖేడ్ ప్రాంతానికి, ప్రజలకు అన్ని రకాల సేవలు అందించాలని ముందుకు వచ్చారు. తెలంగాణ ప్రాంతం యొక్క ప్రత్యేక అవసరాలను గుర్తించిన కే చంద్రశేఖర్ రావు గారి ముందుచూపు, వారు చూపిన తెగువ, వారి మేధస్సు,వారు ప్రకటించిన ఉద్యమం స్ఫూర్తి ఆయనను ఎంతగానో ప్రభావితం చేసింది. కేటీఆర్ మరియు హరీష్‌రావు గారి అకుంఠిత కార్య దక్షత ఆయనను బీఆర్ఎస్ పార్టీ వైపు ఆకర్షితుడిని చేసింది. అమెరికా నుండి తెలంగాణకు వచ్చి సొంత ఖర్చులతో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేసేలా ఆయనను ప్రేరేపించింది.

### విదేశ తిరుగు ప్రయాణం

విదేశాల నుండి తిరిగి వచ్చిన అనంతరం నారాయణఖేడ్ నియోజకవర్గంలో పర్యటించి అధ్యయనం చేసి నియోజకవర్గ స్థితిగతులను తెలుసుకున్నారు. ప్రజల దీనస్థితిని, ఆర్థిక స్థితిగతులు చూసి ఆశ్చర్యానికి గురయ్యారు. ప్రజలు పడుతున్న బాధలు ఆవేదనను అనునిత్యం వివిధ ప్రాంతాలకు వలసకు వెళ్తున్న వారిని చూసి చలించిపోయారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న వారిని ఆదుకోవడానికి తన వంతు సహాయ సహకారాలు అందించారు. ఆర్థిక సహాయం పొందిన వారు ఆయన ముందు మాతోపాటు నియోజకవర్గంలో ఇలాంటి వారు చాలామంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ముందు తమ గోడును వెల్లబోసుకున్నారు. దీంతో ఆయన స్పందిస్తూ ప్రజలు పడుతున్న కష్టాలను చూసి వారిని ఆదుకోవడానికి జీఎంఆర్ ఫౌండేషన్ను ఏర్పాటు చేసి, జిఎంఆర్ ఫౌండేషన్ ద్వారా తన వంతు సహాయ సహకారాలు అందించడానికి శాయశక్తుల కృషి చేస్తున్నారు.








# పట్టణాలకు న్యాయం పల్లెలకు అన్యాయం?

## తెరమీదికి ఇద్దరు పిల్లల నిబంధన

- స్థానిక ఎన్నికల్లో చర్చనీయాంశంగా నిబంధన
- ఆమెదం తెలుపని రాష్ట్ర కేబినేట్
- సడలింపుపై తేల్చని కాంగ్రెస్ సర్కార్
- ఆశావహులకు నిరాశ తప్పదా ?
- గతంలో మున్సిపల్, జీహెచ్ఎంసీ ఎన్నికలకు సడలింపు
- గ్రామీణ ఎన్నికల్లో సడలించాలని విజ్ఞప్తులు

**తెలంగాణలో త్వరలో మరో ఎన్నికల నగరా మోగనుంది. స్థానిక సంస్థల ఎన్నికలకు సర్కార్ సిద్ధమవుతోంది. గత ఏడాది ఫిబ్రవరిలో సర్పంచ్, జూన్‌లో ఎంపీటీసీలు, జడ్పీటీసీల పదవీ కాలం ముగిసింది. ప్రస్తుతం గ్రామ పంచాయితీల్లో ప్రత్యేక అధికారులు పాలన సాగిస్తున్నారు. అయితే సర్పంచ్‌గా పోటీ చేసే ఆశావాహులు ఇప్పటికే గ్రామాల్లో పాగా వేశారు. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. మంచీ చెడులకు హాజరై.. స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తమవుతున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన తెరమీదికి వస్తోంది.. ఆశావహులకు ముగ్గురు పిల్లల నిబంధన ఆశనిపాతంగా మారుతోంది.. ఇద్దరు పిల్లల నిబంధనను సడలించాలని పలువురు ఆశావహులు కోరుతున్నారు.**

(ప్రత్యేక ప్రతినిధి -సిరిన్యూస్) కుటుంబ నియంత్రణ చర్యల్లో భాగంగా 1994లో ఉమ్మడి ఏపీలో ఈ నిబంధనను అమల్లోకి తీసుకొచ్చారు. ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్న వ్యక్తులు స్థానిక సంస్థలు (సర్పంచ్, ఎంటీటీసీ, జడ్పీటీసీ, పురపాలక) ఎన్నికల్లో పోటీకి అనర్హులని అప్పటి ప్రభుత్వం చట్టం చేసింది. గత 30 ఏళ్లుగా ఈ నిబంధన కొనసాగుతూనే ఉంది. అయితే ప్రస్తుతం కుటుంబ నియంత్రణపై ప్రజల్లో అవగాహన పెరిగినందున పాత నిబంధనను మార్చాలని పలు రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధులు కోరుతున్నారు. ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్న వారికి సైతం స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ అంశంపై కొందరు మంత్రులు హామీ కూడా ఇచ్చారు. ఈ మేరకు పంచాయతీరాజ్ శాఖ ఇద్దరు పిల్లల నిబంధనను చట్టసవరణ ప్రతిపాదనల్లో మంత్రి మండలి ఆమోదానికి పెట్టింది. అయితే ఈ ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం లభించలేదు. నిబంధన మార్పును కొన్ని వర్గాలు వ్యతిరేకిస్తాయనే కారణంతో ప్రతిపాదనను ప్రభుత్వం నిరాకరించినట్లు తెలుస్తోంది. ఈ ఒక్కటి మినహా మిగిలిన అన్ని ప్రతిపాదనలను తాజాగా మంత్రిమండలి ఆమోదించింది. దీనికి అనుగుణంగా చట్టసవరణ బిల్లును రూపొందించారు. అనంతరం అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. కానీ బిల్లు పాస్ కాలేదు. కాగా ఆగస్టులో స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడుతుందనే లీకులు వినిపిస్తున్నాయి.

### బీఆర్ఎస్ హయాంలో పట్టణాలకు సడలింపు

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పంచాయతీరాజ్ చట్టాన్ని మార్పు చేసింది. అందులో ఇద్దరు పిల్లల నిబంధనకు సంబంధించి కేవలం మున్సిపల్, జీహెచ్ఎంసీ ఎన్నికలకు ఆ నిబంధన సడలింపు చేసింది. అప్పట్లో ఆ నిర్ణయం కేవలం రాజకీయ లబ్దికోసమే జరిగిందని, పట్టణ, నగర ఎన్నికలకు మాత్రమే సడలింపు చేసి గ్రామీణ స్థాయి ఎన్నికల్లో ఎందుకు చేయలేదని దుమారం రేగింది. అయినా బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం మున్సిపల్, జీహెచ్ఎంసీ ఎన్నికలకు మాత్రమే సడలింపు చేశారు.

### గ్రామీణ స్థాయిలో నిబంధన మార్చాలి

ఇద్దరు పిల్లల నిబంధనను మారుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని గ్రామీణ స్థాయి ఆశావహులు కోరుతున్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ అయ్యే అవకాశాలు ఉన్నందున ముగ్గురు పిల్లలుంటే అనర్హులనే నిబంధన ఇబ్బందులకు గురి చేస్తుందని వాపోతున్నారు. మున్సిపల్, జీహెచ్ఎంసీ ఎన్నికలకు లేని నిబంధన గ్రామీణ స్థాయిలో ఎందుకని ప్రశ్నిస్తున్నారు. గత పదేళ్ళుగా అధికారం లేక ఎన్నో ఇబ్బందులకు గురయ్యామని, తీరా తమ ప్రభుత్వం వచ్చాక ఇద్దరు పిల్లల నిబంధన ఆశలపై నీళ్ళు చల్లుతుందని పలువురు ఆశావహులు వాపోతున్నారు. అయితే పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మాత్రం సడలింపు ఉంటుందని చెబుతున్నా రాష్ట్ర కేబినేట్‌లో ఇంకా నిర్ణయం తీసుకోక పోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### హైకోర్టులో పిల్...

ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులన్న నిబంధనలు గ్రామీణ ప్రాంతాలకు ఒక రకంగా, పట్టణ ప్రాంతాలకు మరో రకంగా ఉండటాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018లోని 213వ సెక్షన్‌ను సవాలు చేస్తూ న్యాయవాది రాపోలు భాస్కర్ ఈ పిటిషన్ వేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులకు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నిబంధనలు వేర్వేరుగా ఉండటం సమానత్వానికి వ్యతిరేకమని పిటిషన్‌లో పేర్కొన్నారు. ముగ్గురు లేదా అంతకంటే ఎకువ మంది పిల్లలున్నవారు పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ తదితర ఎన్నికల్లో పోటీకి అనర్హులన్న పంచాయతీరాజ్ చట్ట నిబంధనలు పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు వర్తించడం లేదని.. మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్, కార్పొరేషన్ మేయర్, కార్పొరేటర్ పదవులకు పోటీ చేసేవారికి పిల్లల సంఖ్యతో సంబంధం లేదని తెలంగాణ మున్సిపాలిటీ చట్టం స్పష్టం చేస్తున్నదని వివరించారు. ఈ వ్యత్యాసం సహజ న్యాయ సూత్రాలతోపాటు రాజ్యాంగంలోని 13, 14, 19 అధికరణలకు విరుద్ధమని పేర్కొన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర పంచాయతీరాజ్ చట్టంలోని 213వ సెక్షన్‌ను రాజ్యాంగ విరుద్ధమైనదిగా ప్రకటించాలని కోరారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ విచారణ చేసింది.



# బాలల హక్కులకు రక్షణ ఏదీ?


- కాపాడే సంస్థలు నామవాచకం
- అనాథ శరణాలయాలు అధ్వానం
- ప్రభుత్వపరంగా ఎక్కడ చిత్తశుద్ధి కనిపించదు
- వృత్తిపరంగా మాత్రమే పనిచేస్తున్న అధికారులు





**రామయంపేట జూలై 10 (సిరి న్యూస్)** జీవనమ నగడలో శిశు బాల్యము దశ తోడుగా తల్లి తండ్రి సోదరులు బంధు వర్గం ఆప్యాయతలు లేకపోతే బాల్యం అవిచ్ఛిన్నమైతుంది. ఒక మానవుల్లోనే కాకుండా జంతు జాలంలో కూడా తల్లి తండ్రి తోడు లేనిబాల్యం కష్టాలపాలై ఇబ్బందులకు గురవుతూ బ్రత కవలసి ఉంటుంది. అనాథగా సమాజంలో ఉండే బాల్యం న నడి సముద్రంలో నావలాగా తీరుతెల్లు లేక వస్తుంది. సమాజము బాలల గురించి వారి హక్కుల గురించి ఆలోచించి అనాథలను గుర్తించి వారికి విద్యా రక్షణ అందిస్తే దేశానికి ప్రాంతానికి సేవలు అందిస్తారు. ఇలా ఎందరో నువ్వు చేరదీసిన వారు వారు గొప్ప గొప్ప వ్యక్తులుగా చలామణి అయ్యారు. ఆనాడు బాల్యాన్ని కాపాడి రక్షణనిచ్చి విద్యను అందించారు. నేడు అనాథ పిల్లలను వికలాంగులుగా మార్చి వారి ద్వారా భిక్షాటన చేయించి మాఫియా మూటలు పిల్లల రవాణా కూడా చేస్తుండడం దారుణం. ఇది ప్రపంచంలోనే కొనసాగిస్తున్నాయి. ప్రభుత్వాలు చిత్త శుద్ధితో ప్రత్యేకమైన విభాగాలను ఏర్పాటు చేసి ఎల్లప్పుడూ ప్రత్యేకంగా నూటికి 90 శాతం అనాథ పాలన రాక్షస కొర్రల నుండి కాపాడ వచ్చు రైల్వే మరియు నగరాలలో కొందరు పోలీసుల సహకారంతో కూడా కొనసాగుతున్నాయని సమాచారం. మానవత్వం లేని ద్వారా అరాచకాలను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నది. ఆడపిల్ల లను లైంగికంగా వేధించి ఇతర దేశాలకు కూడా ఈ మాఫియాలు రవాణా చేస్తున్నాయి. బాల్యాన్ని కాపాడే సంస్థలు అనాథ సంస్థలు ఎక్కడ చిత్తశుద్ధితో పనిచే యడం లేదు. పేరు ప్రఖ్యాకుల కోసం డబ్బు సంపాదన కొనసాగిస్తున్నాయని సర్వేలు తెలుపుతున్నాయి. ప్రభుత్వం సంస్థలు సమాజం ప్రజలు కలిసికట్టుగా బాలల హక్కులను కాపాడవలసి ఉంది. అమ్మ ఒడిలో ఆడుకుని చెరసాల లాంటి నర్సరీ పాఠశాలలో వేసి ప్రేమ మమకారులకు దూరం చేయడం హరించి వేయడం అని శాస్త్రజ్ఞులు అంటున్నారు. వయసులో బాలుర బాలికలకు తల్లిదండ్రి కుటుంబంలో కలిసి జీవించి చదువును కొనసాగించవలసి ఉండగా వారిని ఎక్కడో దూరంగా హాస్టల్లో వేసి ప్రేమ ఆప్యాయతలకు దూరం చేస్తున్నారు. బాలల హక్కులకు భంగం కలి గించడమే వారి భవిష్యత్తు, జీవితంలో మానసిక వికసం కలకు సూచిక అవుతుంది 15 నుంచి 18 సంవత్స రాల వరకు ఉత్తమ శిక్షణతో విద్యను అందిస్తే అతడు సమాజానికి దేశానికి అందిస్తాడని అంటారు. దేశంలోనే కాక ప్రపంచంలో అనాథలపై అభాగ్య బాలురపై స్పష్టమైనప్రణాళిక ఐక్యరాజ్యసమితి చైల్డ్ వెల్ఫేర్ దేశాలకు అందించే ఆదేశాలు అనుసరించవ లసి ఉంటుంది. తెలంగాణలో పాఠశాలకు రాని బాల బాలికలు 16,683 మంది ఉండగా అనాథలైన బాలురు 10,796 మంది ఉన్నారని సర్వే అంచనా ఇప్పటికైనా ప్రభుత్వం బాలుల హక్కుల కోసం ముందుకు రావాల్సి ఉంది. ప్రత్యేక ప్రణాళికలతో అధికార విభాగాన్ని ఎప్పటికప్పుడు ప్రత్యేక నిఘా దళాలతో అనాథ మరియు బాలల రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఐక్యరాజ్యసమితి చైల్డ్ వెల్ఫేర్ ఆదే శాలను పాటిస్తూ బాలల హక్కులను కాపాడాలని పరి శీలకులు కోరుతున్నారు.






# కేసీఆర్‌తోనే పూర్వ వైభవం

- రేవంత్ పాలనలో ప్రజలు విసిగిపోయారు
- వర్షాలు రాక చేనులు ఎండుతున్నాయి
- ఈసారి వర్షపాతం లోటు కనిపిస్తుంది
- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట ప్రతినిధి జూలై 12 (సిరి న్యూస్)** తెలంగా ణకు పూర్వ వైభవం రావాలంటే మళ్ళీ కేసీఆర్ పాలన రావాలని, అభివృద్ధి కోసం కేసీఆర్ రావాలి అనే నినా దంతో ముందుకు వెళ్లామని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్‌రావు పిలుపునిచ్చారు. సిద్ధిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు ఆయన చెక్కులను పంపి ణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,రేవంత్ రెడ్డి ఏమో మోటార్లు ఆన్ చేయకుండా రాజకీయాలు చేస్తుం డని, రేవంత్ పాలనలో ప్రజలు విసుగు చెందుతున్నారని ఆరోపించారు. మహారాష్ట్రలో వర్షాలు పడుతుంటే ఇవా ళ గోదావరి నదిలో ఎనిమిది లక్షల క్యూసెక్కుల నీళ్లు పోతున్నాయని, గట్టిగా మోటర్లు ఆన్ చేస్తే వారం రోజుల్లో రంగనాయక సాగర్ నిండిపోతుంది.. అట్లా అన్ని రిజర్వాయర్లు నింపొచ్చని సూచన చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని ఊరికే బద్నాం చేస్తున్నారని, మేడిగడ్డ బ్రిడ్జి పైన లారీలు, మోటర్లు నడు స్తున్నాయని,ఒకవేళ మేడిగడ్డ మొత్తానికే కూలితే మోటర్లు లారీలు ఎందుకు నడుస్తున్నాయని ప్రశ్నిం చారు. రంగనాయక సాగర్ కాళేశ్వరం కాదా?..మల్లన్న సాగర్ కాళేశ్వరం కాదా?.. కొండపోచమ్మ సాగర్ కాళేశ్వరం కాదా?..ఇవేమీ చూడకుండా కాళేశ్వరం కూలిపోయిందని గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని, దమ్ముంటే అసలు అసెంబ్లీ పెట్టమని అడిగినా..చర్చిద్దాం అన్నావ్ కదా మైక్ కట్ చేయకుండా ఎంతసేపైనా మాట్లాడుకుందామని,సత్తా ఉంటె, దమ్ముంటే అసెంబ్లీ పెట్టు..నువ్వేం చేసావో.. మేము ఎం చేసామో మాట్లాడు దామని,అసెంబ్లీ పెట్టె దమ్ముందా నీకు రేవంత్ రెడ్డి అని సూటిగా ప్రశ్నించారు. కేసీఆర్ మీద,నా మీద కోపం ఉంటే మా మీద కేసులు వెయ్యి..రైతులు ఏం చేశారు.. కాలేశ్వరం ఏం చేసింది..కాలేశ్వరం ఓపెన్ చేస్తే కేసీఆర్ కి పేరు వస్తుందని ఓర్వ లేక నీళ్లు ఆపుతుండని ఆగ్రామ్ వ్యక్తం చేశారు. మన సిద్దిపేట పిల్లల కోసం వెటర్నిటీ డిగ్రీ కాలేజ్ ను తీసుకొస్తే, రేవంత్ రెడ్డి వచ్చి ఆ కాలేజీని,కోడంగల్ కి ఎత్తుకుపోయిండని,ఇట్లా ప్రతీది సిద్దిపేటకు అన్యాయం చేస్తున్నారని,మరి మా సిద్దిపే టకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ నాయకులను మనం అడగాలని కార్యకర్తలను కోరారు.



# భోనం..భోగం..

- తెలంగాణ సంప్రదాయం
- ఆషాడ మాస బోనాలు
- అలంకరణకు సిద్ధమైన గ్రామదేవతల ఆలయాలు
- గ్రామాలలో మైకుల హోరు

**(సిరి న్యూస్, గుమ్మడిదల )** డప్పు చప్పుళ్ళు, గజ్జల మోతలు, పోతరాజుల వీరంగాలు, శివసత్తుల పూనకాలు, మహిళల నెత్తులపై బోనాలు ఇది ఆషాడ మాసం వచ్చిందంటే ఆదివారం బోనాల పండుగ సందడి గ్రామాలలో మొదలవుతుంది.. బోనాల పండుగతో గ్రామాలలో పండుగ వాతావరణం ఏర్పడడంతో పాటు కోలాహలంగా మారుతుంది మహిళలు నెత్తులపై బోనాలతో వెళ్లి అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటారు. ఇది ఆషాడ మాసంలో ప్రతి గ్రామాలలో జరిగే బోనాల పండుగ. సంస్కృతి సంప్రదాయాలకు పతికగా బోనాల సంబరాలను ప్రతి గ్రామాలలో నిర్వహించడం జరుగుతుంది. గతంతో పోల్చుకుంటే ప్రతి గ్రామంలో వైభవంగా గ్రామ దేవతల అమ్మవార్ల ఆలయాల నిర్మాణాలు చేపట్టారు. ఏదో చిన్నగా చెట్ల కింద ఉండే అమ్మవార్ల నేడు గ్రామస్తుల సహకారం దాతల హార్దిక సహాయంతో భారీ స్థాయిలో ఆలయాల నిర్మాణాలు చేపట్టారు. సామూహికంగా దైవానుగ్రహాన్ని పొందడమే. ఆ పరంపరలోనే తెలంగాణ ప్రాంతంలో నిర్వహించే బోనాల సంబరం. ఆషాడ మాసంలో బోనాల వేడుకలతో రాష్ట్రమంతటా ఎంతో సందడిగా ఉంటుంది. గ్రామ దేవతలను శాంతింప చేయటానికి ఆషాడం మాసంలో వారికి బోనాలన్ని సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది.

### బోనాల పండుగలకు చారిత్రక నేపథ్యం

బోనాల పండుగకు ఎంతో చారిత్రక నేపథ్యమున్నది. భాగ్యనగరంలో భారీ వర్షాల కారణంగా కలరా బారిన పడి ఎక్కువమంది చనిపోతుంటే వారు అప్పట్లో అమ్మవారిని శాంతి చేసే రోగాలు నయమవుతాయని శివసత్తులు పేర్కొన్నారు. దీంతో అప్పటి నుంచి గ్రామ దేవతలను బోనాలు సమర్పించడం ఆనవాయితీగా మారింది. గ్రామాలలో అంటు రోగాలు ప్రబలకుండా వ్యాధి నిరోధక శక్తిని పెంచే పసుపు కలిపిన నీటితో వేపాకులను ఊరంతా చల్లుకుంటూ



బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి అభిషేకాలు చేసి బోనాల్ని నైవేద్యంగా పెట్టేవారు. అప్పటినుండి ఈ సంప్రదాయం ఆనవాయితీగా వస్తుంది.

### బోనాల పండుగలు గ్రామాలలో సందడే సందడి

ఆషాడ మాసంలో బోనాల పండుగలు వచ్చినయ్ అంటే సందడే సందడి కొంటుంది. ఈ సీజన్లో ఎక్కడ బోనాల పండుగలు ఉన్నాయన్న అక్కడికి బంధువులు చేరుకోవడం జరుగుతుంది. ప్రతి గ్రామంలో



ఎంతమంది గ్రామదేవతలు ఉంటే అంత మందికి రోజువారీగా తేదీలను ముందుగానే నిర్ణయించి బోనాల పండుగను నిర్వహించడం జరుగుతుంది. మీ ఇంట్లో బోనాల పండుగ ఉంటే మేము వస్తాం మా ఇంట్లో బోనాల పండుగకు మీరు రండి అంటూ ఒకరి నొకరు పండుగకు ఆహ్వానించడంతో పాటు ఆనందంగా అమ్మవారికి మొక్కులను సమర్పించి ఆనందోత్సవాల మధ్య జరుపుకుంటున్నారు.

### అలరించే పోతరాజుల విన్యాసాలు

బోనాల పండుగలో అందరికీ ముందుగా గుర్తుకు వచ్చేది చిన్న పిల్లలు భయపడేది పోతరాజులకు మాత్రమే. గ్రామాలలో బోనాలు బయలుదేరాయి అంటే బండ్లు అమ్మవారి చుట్టూ తిరగాలంటే పోతరాజు వేషాధారణలో ముందుకు పోవడం జరుగుతుంది. పోతరాజులు భాజా భజంత్రీలతో ప్రదర్శించే నృత్యాలు విచిత్ర వేషధారణతో విన్యాసాలు ఆటపాటలతో బోనాల పండుగ ఉత్సాహంతో సాగుతుంది. భవిష్యవాణిని వివరించే రంగం వేడుక అమ్మవారు కూనిక పోతరాజుకు సొరకాయ గుమ్మడి కాయలతో దిష్టి తీస్తే గావు పట్టు ఈ సంబరాలలో ప్రధాన అంశాలు అమ్మవారిని పురవీధులలో ఊరేగించే సాగనంపు పట్టంతో ఆషాడ బోనాలు వేడుకలు పరిసమాప్తమవుతాయి. సంస్కృతి సంప్రదాయ సమ్మేళనానికి ప్రతిగా ఈ బోనాల సంబరాలు ప్రతి గ్రామాలలో నిర్వహించడం జరుగుతుంది.





# గుడ్డు పోయింది!

- అక్షయపాత్ర ప్రవేశంతో ఎదిగే విద్యార్థులకు అందని కోడిగుడ్లు
- 19 ప్రభుత్వ బడులలో 3000 మంది విద్యార్థుల చదువులు

**మనోహరాబాద్, జులై 12 (సిరి న్యూస్) :** అక్షయ పాత్ర భోజనాల ప్రవేశంతో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కోడిగుడ్లు అందని ద్రాక్షగా మారాయి. ఎదిగే పిల్లలకు పౌష్టికాహారంలో ముఖ్య భాగమైన కోడిగుడ్లు అందకపోవడంతో ఎలా అని అటు విద్యార్థుల తల్లిదండ్రులు, ఇటు విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. గత రెండేళ్ల క్రితం ప్రభుత్వ పాఠశాలల్లో వంట కార్మికులు మధ్యాహ్న వంటకాలు చేసేవారు. వారంలో మూడు రోజుల పాటు విద్యార్థులకు కోడిగుడ్లు అందజేసేవారు. అప్పట్లో మధ్యాహ్న వంట కార్మికులకు అప్పటి ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో వంట కార్మికులకు వేళలో అప్పులు పెరిగిపోయి వంటలు బందు చేశారు. దీంతో ప్రభుత్వం మధ్యాహ్న భోజనాలను పాఠశాలలకు సరఫరా చేయడానికి అక్షయపాత్రకు అప్పగించారు. అప్పటినుండి విద్యార్థులకు కోడిగుడ్లు అందడం లేదు. మండలంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు కలిపి



19 ఉన్నాయి. ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు దాదాపు 3 వేల మందికి పైగా విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఈ ఏడు బడిబాటలో కార్యక్రమంలో భాగంగా పైవేటు పాఠశాలల నుండి ప్రభుత్వ బడులలో దాదాపు 200 మంది పైగా విద్యార్థులను బడులలో చేర్పించారు. ముఖ్యంగా ఒకటవ తరగతి నుండి 5వ



తరగతి వరకు ప్రభుత్వ బడులలో చదివే విద్యార్థులంతా ఎదిగే విద్యార్థులే. ముఖ్యంగా వీరికి పౌష్టికాహారమైన కోడి గుడ్లను అందజేస్తేనే ఆరోగ్యంగా ఉంటారని, ఈ సమయంలోనే పిల్లలు ఎదుగుతారని పలువురు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఎదిగే విద్యార్థులకు కోడిగుడ్లను అందజేయాలని కోరుతున్నారు.

# సొంతింటి కల కోసం అహర్నిశలు పనిచేశా

- బంగారు మైసమ్మ ఆశీస్సులు మన అందరిపై ఉండాలి
- బంగారు మైసమ్మ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట ప్రతినిధి, జూలై 12 (సిరిన్యూస్) :** బంగారు మైసమ్మ అమ్మవారి ఆశీస్సులు మన అందరి మీద ఉండాలని, మీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం నేను ఎంత కృషి చేశానో మీకు తెలుసని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సిద్దిపేట కెసిఆర్ నగర్ డబుల్ బెడ్రూం ఇల్ల వద్ద బంగారు మైసమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాల్లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొని మాట్లాడుతూ సిద్దిపేట డబుల్ బెడ్రూం ఇళ్లు దేశానికే ఆదర్శమని, నా స్వంత ఇల్లు కట్టుకుంటే ఎంత శ్రద్ధ తో కట్టిస్తానో అలానే కెసిఆర్ నగర్ డబుల్ బెడ్రూం ఇల్ల నిర్మాణం కు అంతే శ్రద్ద తో ఉన్నానని,ప్రతి ఇంటికి పండ్ల మొక్కలు ఇచ్చామని,ప్రతి ఇంటి ముందు చెత్త ఉండొద్దని, ప్లాస్టిక్ వాడొద్దని సూచించారు. బంగారు మైసమ్మ బోనాల ఘనంగా అద్భుతం గా నిర్వహించారని నిర్వహకులను అభినందించారు.



# గురువును మించిన దైవం లేదు

- దుర్గాప్రసాద్ స్వామి గురు పూజోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట టౌన్, జూలై 12 (సిరిన్యూస్) :** లోకంలో గురువును మించిన దైవం లేదని మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. పట్టణంలో జరిగిన గురుపూజోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీశ్రీశ్రీ దుర్గాప్రసాద్ స్వామి తో కలిసి ఆయన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మనిషికి దైవ స్మరణ..గురు పూజలో ఉన్న సంతృప్తి ఆనందం ఎందులో ఉండదని, సిద్దిపేట లో ఏ కార్యక్రమం అయిన సిద్దిస్తుందని,కోటి హనుమాన్ చాలీసా పారాయణ సంకల్పం సిద్దించాలని కోరారు. కారణజన్ముడు దుర్గాప్రసాద్ స్వామీజీ అని,ఎందుకన్నానంటే కొంతమంది కొన్ని సాధించడానికి జన్మిస్తారు.. అలాంటివారినే కారణజన్ములు అంటారని,హనుమాన్ భక్తుల రూపంలో హనుమంతుడిని విశ్వవ్యాప్తం చేయడానికి ఆయన జన్మించారన్నారు. ఆయన చేస్తున్న సేవల్లో సిద్దిపేట ప్రాంతానికి ప్రాధాన్యత ఇవ్వడం మనందరికీ గర్వకారణమన్నారు.



# బీఆర్ఎస్ హయాంలోనే ఆలయాల అభివృద్ధి

- కాంగ్రెస్ వచ్చాక ఒక్క కొత్త ఆలయానికి నిధులు ఇవ్వలేదు
- ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి మంజూరు పత్రాలు తీసుకొచ్చా
- మంజూరు పత్రాలని అందజేసిన మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట టౌన్, జూలై 12 (సిరిన్యూస్) :** కెసిఆర్ ముఖ్య మంత్రిగా అనేక దేవాలయాలు అభివృద్ధి చేసుకున్నామని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.. సిద్దిపేట నియోజకవర్గం లోని నాలుగు దేవాలయాలకు రూ.కోటి 48లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతు బి ఆర్ ఎస్ ప్రభుత్వంలోనే ఆలయ అభివృద్ధి కి ప్రతిపాదనలు పంపి, ప్లాన్స్ ఎస్టిమెట్స్ వేసి అప్రూవల్ చేశామని,గత ప్రభుత్వం లో ఆలయాలకు పూర్వ వైభవం తెచ్చామని, ఈ ప్రభుత్వం ఏర్పడి ఇరవై నెలలు అయినా ఒక్క కొత్త ఆలయాలనికి నిధులు ఇచ్చిన పాపాన పోలేదన్నారు.



# రిజర్వేషన్లు అడ్డుకునే పార్టీలకు పుట్టగతులుండవ్

- మెదక్ పట్టణంలో కాంగ్రెస్ సంబురాలు
- మెదక్ అభివృద్ధి విషయంలో రాజీలేదు
- పదేండ్ల బీఆర్ఎస్ 18 నెలల కాంగ్రెస్ పాలనపై చర్చకు రెడీ
- ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు



**మెదక్ టౌన్ జూలై 12 (సిరి న్యూస్) :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి యే బిసి క్యాంపెనర్ అని, ఇచ్చిన మాట ప్రకారం కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు, డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ లు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లను 42 శాతనికి పెంచుతూ కేబినెట్ నిర్ణయం తీసుకోవడం పట్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మెదక్ జిల్లా కేంద్రంలోని రాందాస్ చౌరస్తా లో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి టపాసులు పేల్చి, స్విట్లు పంచుకొని సంబురాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని బిసిలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గొప్ప వరం 42శాతం రిజర్వేషన్లు అని వారు కొనియాడారు. బిసి రిజర్వేషన్లు అడ్డుకునే పార్టీలకు పుట్టగతులుండవని హెచ్చరించారు. ఇప్పటి వరకు చట్టసభల్లో మెట్లు ఎక్కని కులాల కోసమే బిసి రిజర్వేషన్లు పెంచుతున్నామన్నారు. ఇప్పటికే బిసి బిల్లు అమోధించి కేంద్రానికి పంపామని, దానికి ఆమోదం తెలిపి 9వ షెడ్యూల్ లో చేర్చాలని ప్రధానిని కొరామన్నారు. ఒకవేళ అందులో చేర్చడం ఆలస్యమయితే స్థానిక సంస్థల్లో పార్టీ పరంగా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. రిజర్వేషన్ ల అంశం పార్టీలకు అతీతమైందని, దీనిపై రాజకీయాలు చేయొద్దని విజ్ఞప్తి చేశారు. బిసి రిజర్వేషన్ ల కోసం చిత్తశుద్ధితో పని చేస్తుంటే బిఆర్ఎస్ నేతలు అడ్డగోలుగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు... కాంగ్రెస్ అంటేనే పేదల పార్టీ అని, దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది.. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. మెదక్ అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీలేదని స్పష్టం చేశారు. పదేండ్ల బిఆర్ఎస్ పాలన పై, 18నెలల కాంగ్రెస్ పాలనపై తాము చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు. పదేండ్ల లో భూ మాఫియా, ఇసుక మాఫియా, మట్టి మాఫియా లు మెదక్ లో రాజ్యమేళాయని విమర్శించారు. బీఆర్ఎస్ మెదక్ ను సర్వ నాశనం చేసిందని, ఒక్కొక్కటి చేసుకుంటూ మెదక్ ను అభివృద్ధి లో ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. అభివృద్ధి కి అడ్డు పడితే సహించేదిలేదని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్, బీజేపీ లకు ప్రజలు తగిన బుద్ధిచెబుతారన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, కాంగ్రెస్ సీనియర్ నేతలు సుప్రభాతరావ్, రాజిరెడ్డి, శ్రీనివాస్ చౌదరి ప్రశాంత్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రమేష్ రెడ్డి, మధుసూదన్ రావ్, గంట రాజు, ముత్యం గౌడ్, శంకర్, అశోక్, బొజ్జ పవన్, సాన సత్య నారాయణ, నాగరాజు, అక్బర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పరుశరామ్ గౌడ్, లక్ష్మి నారాయణ గౌడ్, గోదల జ్యోతి, హరిత నర్సింగ్ రావ్, నోముల శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



## ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు

- ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు

**వెల్దుర్తి జులై 12 (సిరిన్యూస్) :** వెల్దుర్తి మండల కేంద్రంలో వెల్దుర్తి మెదక్ ప్రధాన రహదారి ప్రక్కన గల డ్రైనేజీ నీ అనుకోని ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు, దుకాణదారులకు, ప్రయాణికులకు, అతి ప్రమాదకరంగా ఉన్నాయి , దుకానుదారులు, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు, ఇక్కడి నుండి తీసివేసి, రోడ్డుకు దూరంగా పెట్టాలని గ్రామస్తులు, దుకాణ యజమానులు, ఎన్నిసార్లు విద్యుత్ అధికారులకు చెప్పినా పట్టించుకోకపోవడం గమనార్హం అని గ్రామస్తులు వాపోతున్నారు. అటువైపు వెళ్లే పాదాచారులకు, మూగజీవులకు, ప్రమాదం సంభవించే అవకాశం ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, ఇట్టి విద్యుత్ ట్రాన్స్ఫారాలు, రోడ్డుపై ఉన్న డ్రైనేజీలకు దూరంగా పెట్టాలని గ్రామస్తులు కోరుచున్నారు.





## ఆర్థిక కారణాలతో ఆత్మహత్య

- కుటుంబ పోషణకు భారంగా ఉందని కార్మికుని మృతి
- చికిత్స పొందుతూ పరలోకాలకు

**రామాయంపేట, జులై 12 (సిరిన్యూస్) :** కూలి పనికి సరైన ఆర్థిక వనరులు లభించడం లేదని కుటుంబ పోషణ భారంగా మారడంతో జీవితంపై విరక్తి చెంది ఒక వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు రామాయంపేటపోలీసుల వివరాలు ప్రకారం రామాయంపేటపట్టణానికి చెందిన కుమ్మరి భూమయ్య 44 సంవత్సరాలు పట్టణంలోని పలు ప్రాంతాల్లో ప్రతిరోజు కూలి చేసి జీవించేవాడని కానీ 11వ తారీఖున తన సొంత ఇంట్లో బాత్రూంలోకి వెళ్లి తలుపు వేసుకొని తెలవని గడ్డి మందు తాగాడని తలుపు తీయని అరవడంతో తలుపు తెరిచిన భూమయ్య తాను గడ్డి మందు తాగాలని చెప్పడంతో అతని భార్య వినోద నార్సింగ్ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు కానీ పరిస్థితి విషమించడంతో కొంపల్లి హైదరాబాద్ లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం ఉదయం నాలుగు గంటల 30 నిమిషాలకు మృతిచెందినట్లు పోలీసులు



తెలిపారు. మృతుడి భార్య వినోద ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆర్థిక కారణాలవల్ల ఆత్మహత్యకు పాల్పడ్డాడని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బాలరాజ్ తెలిపారు.

# బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్

- మండల బీఆర్ఎస్ నాయకులు



**శివంపేట్ జులై 12 (సిరిన్యూస్) :** శివంపేట మండల కేంద్రంలోని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణా గౌడ్ అధ్యక్షతన శివంపేట మండలమాజీ జెడ్పిటిసి పబ్బమహేష్ గుప్తా, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని శివంపేట మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల లోపే కుల గణన బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా స్థానిక సంస్థల బీసీలకు ప్రస్తుతం ఉన్న 23% రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతాం అని ఇది కాంగ్రెస్ ఇచ్చిన హామీ. కానీ గడిచిన 18 నెలల కాలంలో దానిని అమలు చేయాలని చిత్తశుద్ధి హస్తం పార్టీలో ఏ కోశానా లేకుండా పోయింది. కమిషనర్ నియామకం ఇంటింటి సర్వే నిర్వాహన నివేదికలు అసెంబ్లీలో బిల్లుల ఆమోదం వరకు ప్రభుత్వం వ్యవహరించిన తీరే ఎందుకు అర్థం పడుతున్నది .అంతేకాదు కేంద్రం 9వ షెడ్యూల్లో చేర్చాలని అది కాదంటే పార్టీ పరమైన రిజర్వేషన్లు కల్పిస్తామని ఒకసారి రాజ్యాంగబద్ధంగా కల్పిస్తామని మరోసారి ఆర్డినెన్స్ ద్వారా అమలు చేస్తామని ఇప్పుడు ఇలా పూటకో మాట చెబుతూ రిజర్వేషన్ల అంశాన్ని పూర్తిగా గందరగోళం చేస్తున్నది. కాంగ్రెస్ అనుసరించిన విధానాల ఫలితంగా అనేక న్యాయపరమైన సవాలు ఎదరవడమే కాదు చివరికి ఉన్న రిజర్వేషన్లు దక్కకుండా పోయే ప్రమాదం వచ్చి పడిందన్న ఆందోళన బీసీ వర్గాల్లో వ్యక్తం అవుతున్నది. కాంగ్రెస్ విధాన రహిత లోప బుయిస్టి మార్గదర్శకాలతో రిజర్వేషన్ల అంశం పీటముడిగా మారింది. తెలంగాణలో బీసీలకు 42 శాతం అమలు చేసే వరకు పోరాడుతామని అన్నారు. అలాగే ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు అయినా కూడా గ్రామపంచాయతీలో అభివృద్ధి కుంటుపడింది. గ్రామాలలో పారిశుద్యం లోపించిందని హెద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి , మాజీ ఎంపిటిసి గోవింద నాయక్, మండలంలోని వివిధ గ్రామాల సీనియర్ నాయకులు, పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

- 42శాతం రిజర్వేషన్‌తో బీసీల్లో ఆనందం
- చారిత్రాత్మక నిర్ణయం • ఆవుల రాజిరెడ్డి



**నర్సాపూర్, జులై 12 (సిరిన్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం బీసీ రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలపడంతో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ,నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి శనివారం నర్సాపూర్ పట్టణం రాజి రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుం దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలు స్థితిగతులను చూసి వారికి రాజకీయ ప్రాధాన్యత ఇచ్చి తగిన గుర్తింపు ఇచ్చారు .రాష్ట్రంలో బీసీ సమాజం సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఈ నిర్ణయం బీసీ హక్కుల సాధన దిశగా కీలక మైలురాయిగా నిలుస్తుందని, రాబోయే రోజుల్లో అన్ని వర్గాలకు సమానంగా ప్రాతినిధ్యం కలిగిన ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్మించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# హనుమాన్ ఆలయాల వద్ద అన్నదానం

- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- ఆలయాల వద్ద అన్నదానం సంతృప్తినిస్తుంది
- పట్లోరి ఫౌండేషన్ చైర్మన్ ఎన్ఆర్ఐ పట్లోరి బాలకిషన్ రావు



**కొడిపల్లి, జులై 12 (సిరిన్యూస్) :** దైవ సన్నిధాలు, ఆలయాల వద్ద అన్న ప్రసాదన వితరణ చేస్తే సంతోషంతో పాటు మనసు ప్రశాంతత నెలకొంటుందని పట్లోరి ఫౌండేషన్ చైర్మన్ ఎన్ఆర్ఐ పట్లోరి బాలకిషన్ రావు అన్నారు .మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలోని బాలవీర హనుమాన్ ఆలయం వద్ద శనివారం పురస్కరించుకుని ఉదయం పంచామృత అభిషేకం, చందనలంకరణ తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాలను అందించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండల పరిధి కంచనపల్లి గ్రామంలో హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి కీర్తిశేషులు పట్లోరి అమృత భాయ్ జ్ఞాపకార్థం పట్లోరి ట్రస్ట్ ఫౌండేషన్ బాలకిషన్ రావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కొట్టాల గ్రామ హనుమాన్ ఆలయం వద్ద బండారి వెంకటేశం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మెట్టు గణేష్ శర్మ మాట్లాడుతూ.. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు, దాతలకు ఆశీర్వచనాలు అందజేసి భగవత్ కార్యక్రమాల్లో అందరు భాగస్వాములు కావాలన్నారు. భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు

- మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నోముల శ్రీకాంత్



**మెదక్ టౌన్ జులై 12 (సిరి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42శాతం విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో రిజర్వేషన్ కల్పించినందుకు, అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం బీసీ కుల గణన చేసిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గానికి శనివారం మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు బీసీ సంక్షేమ సంఘాల పోరాట ఫలితమే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టం తేవడం జరిగిందని సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నోముల శ్రీకాంత్, రాష్ట్ర వంజరి సంఘం ఉపాధ్యక్షులు బొల్లారం రమేష్, అసెంబ్లీ అధ్యక్షులు రవి,మండల కార్యదర్శి మోహన్ చారి పాల్గొన్నారు.

# విద్యార్థి కేంద్రీకృత విద్యా విధానం ఉండాలి

- రాజకీయ విశ్లేషకులు సీనియర్ జర్నలిస్ట్ సుధాకర్

**మెదక్ టౌన్ జులై 12 (సిరి న్యూస్):** వ్యాస మహర్షి జన్మదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో శనివారం మెదక్ పట్టణంలోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్‌లో గురువందన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజకీయ విశ్లేషకులు రాక సుధాకర్ వచ్చారు. ఈసందర్భంగా మాట్లాడుతూ... ఉపాధ్యాయ కేంద్రీకృత విద్యా విధానం కాకుండా విద్యార్థి కేంద్రీకృత విద్యా విధానం ఉండాలని, ఉపాధ్యాయుడు విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలని, విద్యార్థులు గొప్పవారైనప్పుడే ఉపాధ్యాయులకు గుర్తింపు ఉంటుందన్నారు. సమాజంలో జరుగుతున్న పరిణామాలను విద్యార్థులకు అందించడంలో ఉపాధ్యాయుడు కీలక పాత్ర పోషిస్తాడని ఈ సందర్భంగా గుర్తు చేశారు. విద్యార్థి సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా ఉపాధ్యాయులు కంకణ బద్ధులై ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తపస్ మెదక్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిడి ఎల్లం, చల్లా లక్ష్మణ్, తపస్ రాష్ట్ర కార్యదర్శి దుబాషి భాస్కర్ బండి వెంకటేష్, దత్తాత్రేయ కులకర్ణి, మార్గం రాజు,స్వప్న శ్రీ, నవనీత, శారదా, భాగ్య లక్ష్మి, నర్సింలు,మాధవరెడ్డి, వినోద్, శ్రీధర్ రెడ్డి,రాజేశ్వర్,సురేందర్, నందు, జిల్లా మండల బాధ్యతలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**మసాయి పేట్ / చేగుంట జులై 12 (సిరి న్యూస్):** మసాయిపేట్ మండల్ పరిధిలోని రామంతపూర్ వద్ద 44జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదంలో తూప్రాన్ వాసి అంతారం రాఘవేందర్ గౌడ్ ( 39 ) పని నిమిత్తము, తన గ్లామర్ బైక్ TS 35 H6272 గలదానిపై చేగుంటకు వెళ్లి తిరిగి,తూప్రాన్ వెళుతుండగా మార్గమధ్యలో రామంతపూర్, గ్రామ శివారులోని హెచ్ పి పెట్రోల్ పంపు వద్ద, తన వెనుకాల, వస్తున్న ట్రాలీ నెంబర్ NL01AJ 3175 గల లారీ డ్రైవరు, తన లారీని అతివేగము గా, అజాగ్రత్తగా నడపి, వెనుక నుండి ఢీకొనగా, బైకుపై ఉన్నా రాఘవేందర్ గౌడ్ తలకు బలమైన రక్త గాయమైనది, అదే సమయంలో ఆర్టీసీ బస్సు అతని యొక్క కుడికాలు మీద నుండి వెళ్లినది, వెంటనే అక్కడున్న గ్రామస్తులు,108 అంబులెన్స్ లో తూప్రాన్ తరలించగా మార్గమధ్యలోని చనిపోయినాడు,ఇట్టి విషయంలో మృతిని భార్య లావణ్య, ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు, చేగుంట ఎస్సై శ్రీ చైతన్య కుమార్ రెడ్డి తెలిపారు.



# ఖేడ్‌లో ముఖ్యకార్యకర్తల సమావేశం



**నారాయణఖేడ్ జూలై 12 (సిరిన్యూస్) :** కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం. శనివారం నాడు నారాయణఖేడ్ పట్టణంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్లో అట్టహాసంగా నిర్వహించారు. ఈసమావేశానికి సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్‌కుమార్ షెట్కర్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి,డి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్ల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. పార్టీ భవిష్యత్ కార్యాచరణ, గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు కార్యకర్తల సమన్వయం, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా కార్యకర్తలను సన్నద్ధ చేయడానికి ఈ భారీ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. జిల్లా అబ్జర్వర్, ఎంపీ, ఎమ్మెల్యే ముఖ్య నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో ప్రతి ఒక్క కార్యకర్త సైనికునిలా పనిచేయాలన్నారు. గ్రామాల్లో ఎన్ని విభేదాలు ఉన్నా అన్ని పక్కన పెట్టి కాంగ్రెస్ పార్టీ నియమించిన అభ్యర్థులను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసిల స్థానాలను భారీ ఎత్తున గెలిపించుకొని రావాలని కార్యకర్తలకు సూచించారు. గత పది సంవత్సరా లుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకున్నా కాంగ్రెస్ పార్టీ కోసం మా కోసం ఎంతో కష్టపడ్డారు. కష్టపడి నన్ను ఎమ్మెల్యేగా సురేష్ కుమార్ సెట్కారును ఎంపీగా గెలిపించారు. మా ఎన్నికల్లో మమ్మల్ని ఎంతో కష్టపడి గెలిపించారు. ఇప్పుడు మా వంతు కష్టపడ్డ కార్యకర్తలు సర్పంచులుగా ఎంపీటీసీలుగా ఎంపీపీలుగా జెడ్పిటిసిలుగా గెలిపించుకునే బాధ్యత మాది మిమ్మల్ని గెలిపించే వరకు మీరు మా ఎన్నికల్లో ఎలాగైతే కష్టపడి పని చేశారో ఇప్పుడు జరిగే స్థానిక సంస్థల ఎన్ని కల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోసం అహర్నిశలు కష్టపడి ప్రతి కార్యకర్తను గెలిపించుకుంటామని వారు అన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ప్రతి పేదవాడికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతి సంక్షేమ పథకాన్ని అందిస్తున్న మన్నారు. కొత్త పథకాలు అమలు చేయాలని కొత్త సవరణ ఆవిష్కరణ చేయాలన్న అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం జనాభా ధమాస ప్రకారం బీసీలకు సమాన వాట దక్కాలని లక్ష్యంగా రాజకీయంగా బీసీలు ఎదగాలని కాంక్షతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. రేవంత్ రెడ్డి, పాలన దేశానికి ఆదర్శం రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రైతు రుణమాఫీ చేయడం జరిగిందని 9 రోజుల్లో 9000 కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిజామా చేయడం జరిగిందని బీసీ కుల గణన ఎస్సి ఏ బి సి డి వర్గీకరణ రైతు కూలీలకు ఆత్మీయ భరోసా వంటి పథకాలు చారిత్రాత్మకం అన్నారు. పేదవాడి కలను తీర్చాలని ఉద్దేశంతో ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున నాణ్యమైన సన్నబియ్యాన్ని అందిస్తున్నామని వారన్నారు. ముందుగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకపోయి పెద్ద ఎత్తున ప్రచారం చేయాలన్నారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ సెట్కార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ సెట్కార్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తాహెర్. నియోజకవర్గంలోని అన్ని మండలాల పరిధిలోని గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు ముఖ్య నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున తరలివచ్చారు.

# దత్తగిరి ఆశ్రమంలో కర్ణాటక మంత్రి పూజలు



**ఝరాసంగం జులై 12 (సిరిన్యూస్) :** మండల పరిధిలోని బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమంలో శనివారం కర్ణాటక పర్యాటక శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రే ప్రత్యేక పూజలు చేశారు ఆశ్రయ అర్చకులు వేద మంత్రోచ్చరణ మంగళ వాయిద్యాల మధ్య పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆశ్రమ పీఠాధిపతి వైరాగ్య శిఖామని అవధూత గిరి మహారాజ్ శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు.

# దత్తగిరిలో ఎమ్మెల్యే పూజలు



**ఝరాసంగం జూలై 12 (సిరి న్యూస్) :** మండల పరిధిలోని బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమంలో శనివారం జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు మండల పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఆశ్రయ అర్చకులు వేద మంత్రోచ్చరణ మంగళ వాయిద్యాల మధ్య పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆశ్రమ పీఠాధిపతి వైరాగ్య శిఖామని అవధూత గిరి మహారాజ్ శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశం,మొగుడంపల్లి మండల అధ్యక్షులు సంజీవ్ రెడ్డి మాజీ ఆలయ చైర్మన్ నీలా వెంకటేశం, నర్సింహా గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, గోవర్దన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కోడిగుడ్ల ఆటో బోల్తా



**గుమ్మడిదలరూరల్ జూలై 12 (సిరి న్యూస్) ;** కోడిగుడ్ల ఆటో బోల్తా పడిన సంఘటన మంబాపూర్ బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో చోటుచేసుకుంది. వివరాలకు వస్తే గుమ్మడిదల మండల పరిధిలోని మంబాపూర్ బస్టాండ్ సమీపంలో గల ఎస్పీఎస్ పరిశ్రమ వద్ద నర్సాపూర్ గుమ్మడిదల ప్రహదాన రహదారి పై అదుపు తప్పి కోడి గుడ్ల ఆటో బోల్తా పడింది. అందులో ఉన్న గుడ్లు దాదాపుగా పగిలిపోయినాయి. రహదారి గుండా పోతున్న ప్రయాణికులు చూసి అందులో ఉన్న ఆటో డ్రైవర్ను బయటకు తీసి ఆయన ప్రాణాలను కాపాడాలి. డ్రైవర్ మాత్రం ఇలాంటి ప్రాణహాన్ని కలగలేదు.

# స్పోర్ట్స్ ట్రైనింగ్ సెంటర్స్ ప్రవేశాలకు ఎంపికలు

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 12 (సిరిన్యూస్) :** తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ హైదరాబాద్ వారిచే నిర్వహించబడుతున్న గచ్చిబౌలి స్టేడియం, ఎల్. బి. స్టేడియం స్పోర్ట్స్ ట్రైనింగ్ సెంటర్స్ నందు 2025-26 సం.నకు గాను ప్రవేశాల కొరకై ఎంపికలు నిర్వహించబడుచున్నాయి. గచ్చిబౌలి స్టేడియం నందు హాకి అకాడమికి బాలురు 24, బాలికలు 24, అథ్లెటిక్స్ అకాడమీకి బాలురు 15, బాలికలు 15, ఎల్. బి. స్టేడియంనందు హ్యాండ్ బాల్ అకాడమీకి బాలురు 14, ఫుట్ బాల్ అకాడమీకి బాలురు 24 ప్రవేశాల కొరకు 15-17 జులై 2025, తేదీలలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ గచ్చిబౌలి, ఎల్. బి. స్టేడియం నందు హాజరు కాగలరు. ఈ ప్రవేశాలలో పాల్గొనే అభ్యర్థులు క్రింద సూచించబడిన నియమ నిబంధనలు అనుసరించి తెలియజేసిన దృవపత్రాలతో నియమ నిబంధనలు 12 నుండి 16 సంవత్సరాలు కలిగి ఉండవలెను. తెలంగాణ క్రీడాకారులై ఉండవలెను. ఎన్ఎస్ఎఫ్ సబ్ జూనియర్ నేషనల్, ఎస్ జి ఎఫ్ ఐ నేషనల్స్, స్టేట్ అసోసియేషన్ వారు నిర్వహించే స్టేట్ లెవెల్ ఛాంపియన్ షిప్ లలో పాల్గొన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. కావలసిన ధ్రువీకరణ పత్రములు క్రీడల్లో పాల్గొన్న విజయం సాధించిన ధ్రువీకరణ పత్రము. స్టడీ సర్టిఫికెట్ స్కూలు, కాలేజీ నుండి పొందినది. జనన ధ్రువీకరణ పత్రము ఎమ్మార్వో నుండి కానీ మున్సిపల్ కార్పొరేషన్ నుండి గాని పొందినది. ప్రస్తుతము దిగిన పాస్ పోర్ట్ సైజ్ ఫొటోస్, ఆధార్ కార్డు లేదా ఏదయినా నివాస ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలని హాజరు కాగలరని జిల్లా యువజన, క్రీడల అధికారి యం.ఖాసిం బేగ్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో లక్ష జపయజ్ఞం

- హాజరైన కర్ణాటక మంత్రి,
- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఎమ్మెల్యే



**ఝరాసంగం జూలై 12 ( సిరి న్యూస్) :** ప్రకృతికి ప్రశాంతతకు నిలయమైన బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో లోక కళ్యాణార్థం నిర్వహిస్తున్న లక్ష జప యజ్ఞము, శివపార్వతుల కళ్యాణం, కార్యక్రమానికి కర్ణాటక అటవీ శాఖ మంత్రి ఈశ్వర ఖండ్రే, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు ముఖ్యఅతిథిగా హాజరు పూజలు నిర్వహించారు. వారికి ముందుగా అర్చకులు, ట్రస్టు సభ్యులు పూర్ణకుంభంతో ఘనంగా పలికారు. జ్యోతిర్లింగాలకు రుద్రాభిషేకం, దత్త యజ్ఞం పూర్ణవతి, లక్ష జప యజ్ఞంలో పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు. వారికి ఆశ్రమ పీఠాధిపతులు వైరాగ్య శిఖామణి అవధూతగిరి మహారాజ్, సిద్దేశ్వరానందగిరి మహారాజ్ తీర్థ ప్రసాదాలు అందజేసి పూలమాల శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీం సభ్యులు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# తారా కళాశాలలో 14న మెగా జాబ్ మేళా

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 12 (సిరిన్యూస్) :** తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ప్లేస్మెంట్ సెల్, టి .ఎస్ .కే .సి, ఎన్.ఎస్.ఎస్ విభాగాల ఆధ్వర్యంలో శ్రీ చైతన్య ఇన్స్టి ట్యూడ్స్ సహకారంతో మెగా జాబ్ మేళా ను నిర్వహించడం జరుగుచున్నదని తారా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్ తెలిపినారు. తారా కళాశాలలో సోమవారము అనగా 14 జులై 2025 నాడు ఉదయం పది గంటలకు శ్రీ చైతన్య ఇన్స్టి ట్యూషన్స్ వారు జాబ్ మేళాను నిర్వహిస్తున్నారని, ఈ జాబ్ మేళాలో ఏ విభాగములోనైనా డిగ్రీ, బీఈడీ పూర్తి చేసిన అభ్యర్థులు పాల్గొనవచ్చునని, పోస్ట్ గ్రాడ్యుయేషన్, ఎంఈడి అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపినారు. ఈ జాబ్ మేళాలో అన్ని విభాగాలు అంటే బి.ఏ., బి.ఎస్ సి., బీ.కాం తో పాటు అభ్యర్థులు బిఈడి పూర్తి చేసి ఉండాలని, అదనపు అర్హతలు కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపినారు. ఈ జాబ్ మేళాలో పాల్గొనే అభ్యర్థులు వారి రెజ్యూమ్ ఎస్ఎస్సి నుండి ఉన్నత విద్యార్హతలకు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు, రెండు జిరాక్స్ సెట్లు, రెండు ఫోటోలతో ఇంటర్వ్యూకి హాజరు కావాలని తెలిపినారు. ఏవైనా సందేహాలు ఉన్నటువంటి అభ్యర్థులు 9441069020 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలని కోరినారు.

# కార్యకర్తల కృషితోనే పార్టీకి అధికారం



- పటాన్చెరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సమీక్ష సమావేశంలో వక్తల అభిప్రాయం

**పటాన్ చెరువు, జూలై 12 (సిరి న్యూస్):** యూత్ కాంగ్రెస్ కార్యకర్తల కృషితోని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని తెలంగాణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుర్రం రాంచరణ్ రెడ్డి అన్నారు. శనివారం ఇక్కడ పటాన్చెరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాసుల నవీన్ ముదిరాజ్, ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి యూత్ కాంగ్రెస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గుర్రం రామ్ చరణ్ రెడ్డి హాజరై మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. సంగారెడ్డి డిస్ట్రిక్ట్ యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ నాగార్జున, డిస్టిక్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నరేష్ గౌడ్, సంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నరేష్ యాదవ్, బలవంత్ రెడ్డి, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పటాన్చెరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. జిన్నారం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాన్కంపేట సురేష్, అధ్యక్షులు సాయినాథ్ రెడ్డి, గుమ్మడిదల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రామచంద్ర గుప్త, పటాన్చెరు అసెంబ్లీ నియోజకవర్గ యూత్ నాయకులు శివ, శివ యాదవ్, కుమార్, అమీన్పూర్ యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ యాదవ్, అనిల్ గౌడ్, పటాన్చెరు యూత్ కాంగ్రెస్ నాయకులు కావలి ప్రవీణ్, ఉపాధ్యక్షులు ఇషాన్ సింగ్, సంగారెడ్డి యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ హర్షవర్ధన్ రెడ్డి, కిరణ్ ముదిరాజ్, శ్రీహరి, నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

# బీసీల జీవితాలు మారాలంటే రాజ్యాధికారం అవసరం

- రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి బీసీలు సిద్ధం కావాలి
- స్థానిక ఎన్నికల్లో బీసీ బలంచాటాలి
- ఎమ్మెల్యే తీన్మార్ మల్లన్న



**ఝరాసంగం జులై (12 సిరిన్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు రాజ్యాధికారమే రాచమార్గమని అందుకు తగినట్టుగా బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీలు కలిసికట్టుగా ముందుకు సాగాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పిలుపునిచ్చారు. శనివారం ఝరాసంగం మండల కేంద్రంలోని లింగాయత్ సమాజ్ భవనంలో ఏర్పాటు చేసిన బీసీల ఐక్యత సభకు హాజరై ప్రసంగించారు. అంతకు ముందు కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో వెలసిన సంగమేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు శాలువా పూలమాలతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం బీసీల ఐక్యత సభలో పాల్గొని మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ అభ్యర్థులను గెలిపించి బీసీల సత్తా చాటాలన్నారు.2028 సార్వత్రిక ఎన్నికల్లో బీసీ ముఖ్యమంత్రిని చేసుకోవడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు.పిడికెడు మందిలేని అగ్రవర్ణాల నాయకుల దగ్గర బానిస బతుకులు బతకడం మనకవసరమా అని ప్రశ్నించారు. మన పాలన మనమే చేసుకోవాలన్నారు. సమావేశంలో బీసీ జేఏసీ నాయకులు హరిశంకర్‌గౌడ్,తీన్మార్ మల్లన్నటీం జహీరాబాద్ ఇంచార్జ్ నర్సిములు వివిధ బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్లపై క్యాబినెట్ తీర్మానాన్ని స్వాగతిస్తున్నాం

- బీసీ సంక్షేమ సంఘం సంగారెడ్డి నియోజకవర్గం అధ్యక్షుడు బాలు యాదవ్



**సంగారెడ్డి ప్రతినిధి, జులై 12 (సిరి న్యూస్) :** రాష్ట్ర సచివాలయంలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో బీసీల విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లను పెంచాలని నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నామని,2018 పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించి బీసీలకు ఆర్డినెన్స్ ద్వారా రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం అభినందనీయమని బీసీ సంక్షేమ సంఘం సంగారెడ్డి నియోజకవర్గం అధ్యక్షుడు బాలు యాదవ్ అన్నారు. క్యాబినేట్ నిర్ణయానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి,పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్,బిసి మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకాటి శ్రీహరి,ఇతర క్యాబినెట్ మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. సోమవారం సంగారెడ్డి లో బీసీ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాలు యాదవ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచాలని గత 18 నెలలుగా అనేక రూపాల్లో రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించామని గల్లీ నుండి ఢిల్లీ వరకు నిర్వహించిన పోరాట ఫలితమే ఈ 42 శాతం రిజర్వేషన్ల ప్రకటన, ఇది ముమ్మాటికి బీసీల విజయంగా భావిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో బీసీ యువజన సంఘం అధ్యక్షుడు రమేష్, విద్యార్థి సంఘం అధ్యక్షుడు జగదీశ్, మల్లేశం, రాజు, మని యాదవ్ పాల్గొనారు.

# కొనసాగుతున్న డంపింగ్ యార్డ్ నిరసన

- 158 రోజులకు చేరిన దీక్షలు
- పట్టువీడని నల్లవల్లి గ్రామస్తులు




**గుమ్మడిదల జులై 12 (సిరిన్యూస్) :** డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా రిలే నిరాహార దీక్షలు యధావిధిగా కొనసాగుతున్నాయి. గుమ్మడిదల మండల పరిధిలోని నల్లవల్లి, ప్యారా నగర్ గ్రామ సమీపాలలో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా గత 158 రోజులుగా రిలే నిరాహార దీక్షను గ్రామస్తులు నిర్వహిస్తున్నారు. గ్రామ సమీపంలో నుండి డంపింగ్ యార్డ్ ఎత్తివేసే వరకు ఉద్యమం ఆగదని తెలిపారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన ఈ ప్రాంతం నుండి డంపింగ్ యార్డ్ ను ఎత్తి వేసే వరకు అకుంఠిత దీక్షతో ఆందోళన చేపడతామని జేఏసీ నాయకులు తెలిపారు. నిత్యం డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా రిలే దీక్షలు కొనసాగుతున్న తమ గోడును పట్టించుకునే వారే కరువయ్యారని గ్రామస్తులు తెలిపారు. ఈ డంపింగ్ యార్డ్ ఏర్పాటు జరిగిన నాటి నుండి గ్రామంలో ఏ రోజు ఏమి జరుగుతుందో అని భయాందోళనలో బతకవలసిన పరిస్థితి వచ్చిందని గ్రామస్తులు తెలిపారు. ఎక్కడో నుంచి చెత్తను తీసుకువచ్చి మా గ్రామంలో వేయవలసిన అవసరం ఏముందని మా ప్రాంత ప్రజలను ఇబ్బందులకు గురి చేయవలసిన అవసరం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. ఎవరు మాకు మద్దతు ఇచ్చినా ఇవ్వకపోయినా మా ఉద్యమం మాత్రం కొనసాగుతుందని మా అంతిమ పోరాటం డంపింగ్ యార్డ్ ను ఎత్తివేడమేనని జేఏసీ నాయకులు స్పష్టం చేశారు.

**పట్టువీడని నల్లవల్లి గ్రామస్తులు :**

డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా నల్లవల్లి గ్రామస్తులు పట్టు వీడని విక్రమార్కుల దీక్షలు కొనసాగిస్తున్నారు. ఎన్ని ఒడుదుడుకులు వచ్చినా రిలే నిరాహార దీక్షలు మాత్రం యధావిధిగా కొనసాగిస్తున్నారు. పండుగల సమయంలో సైతం దీక్షలో కూర్చునే వారు మాత్రం యధావిధి గానే కూర్చుంటున్నారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా దీక్షలు మాత్రం కొనసాగిస్తున్నారు. వారి పట్టును చూస్తే డంపింగ్ యార్డ్ ను ఈ ప్రాంతం నుంచి తరలి వేస్తారని అనిపిస్తుందని చెప్పవచ్చు

# గ్రామంలో పేరుకుపోయిన సమస్యలు

- పాలకవర్గం లేక ఇబ్బందులు
- అందుబాటులో ఉండని అధికారులు





**గుమ్మడిదల రూరల్ జూలై 12 (సిరి న్యూస్):** గ్రామంలో సమస్యలు రోజురోజుకు పేరుకు పోతున్నాయి. గ్రామ సమస్యలు చెప్పాలంటే అధికారులు అందుబాటులో ఉండకపోవడం ఎందుకు నిదర్శనం అని చెప్పవచ్చు. గుమ్మడిదల మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలో సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయి. గ్రామంలో డ్రైనేజీ కాలువలు నిండిపోయి మురుగు వాసన వస్తున్న పట్టించుకునే వారే కరువయ్యారు. వాటిని శుభ్రపరచాలని ఎన్నిసార్లు అధికారులకు వినిపించుకున్న ఎవరు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు తెలిపారు..వర్షాకాలం సందర్భంగా డ్రైనేజి లైన్ వర్షపు నీళ్లతో నిండుతున్నాయి దీనివల్ల ప్రజలకు అనేక రోగాలు కలుగుతున్నాయి. గ్రామ నడిబొడ్డున ఉన్న హనుమాన్ ఆలయానికి తీగలుగా కొమ్మలు చెట్లు ఆలయం పైనికి వెళ్తున్నాయి. హనుమాన్ ఆలయం చుట్టూ పక్కల చెట్లు పొదలు నిండి పోయాయి. హనుమాన్ ఆలయానికి శనివారం మంగళవారం భక్తులు ఎక్కువగా వస్తూ ఉంటారు భక్తులకు ఆలయం చుట్టు పక్కల చెట్లు పొదలు పెరగడంతో ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బంది కలుగుతుంది. అధికారులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని మాజీ ఉపసర్పంచ్ తలారి దయానంద్ కోరారు.

# సీపీఐ జిల్లా 4వ మహాసభను జయప్రదం చేయండి




**నారాయణఖేడ్ జూలై 12 (సిరిన్యూస్):** సంగారెడ్డి జిల్లా సిపిఐ పార్టీ నాలుగో మహాసభలు జయప్రదం చేయాలని కరపత్రాలు విడుదల చేసిన సిపిఐ పార్టీ డివిజన్ కార్యదర్శి ఎన్ ఆనంద్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిపిఐ పార్టీ ప్రజల కొరకు నిరంతరం కష్టజీవుల కోసం పనిచేసే పార్టీ అని ఆయన అన్నారు. నారాయణఖేడ్ లోని పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతను వలసలు వెళ్లకుండా ఆపాలన్నారు. ఎక్కడికో వలసలు వెళ్లి ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారని అదే ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేస్తే వలసలు తగ్గుతాయని ఆయన అన్నారు. మన పక్కనుంచే ప్రవహిస్తున్న మాంజీర జలాలు సాగుకు అందించాలని వేల ఎకరాల బీడు భూములను సాగు భూములుగా మార్చి రైతుల్ని ఆదుకోవాలని నారాయణఖేడ్ ప్రాంతం అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నందున ఈ దుస్థితి ఏర్పడుతుందన్నారు. భవిష్యత్తులోనైనా నారాయణఖేడ్ అభివృద్ధి కోసం ప్రభుత్వం నిర్దిష్టమైన నిర్ణయంతో ప్రత్యేక ప్యాకేజీ కేటాయించి అభివృద్ధి పథంలో నడపాలని డిమాండ్ చేశారు. అనేక అంశాల పైన ఈ జిల్లా మహాసభ లో చర్చించడానికి దోహదపడుతుందన్నారు. మహాసభ విజయవంతం కోసం కార్మికులు కష్టజీవులు ప్రజలందరూ ఆదరించి మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి. అశోక్, ఇసాక్, రాము, దత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా జూనియర్, సబ్ జూనియర్ స్విమ్మింగ్ సెలక్షన్స్

- జిల్లా ఇన్‌చార్జి శేషుకుమార్



**సంగారెడ్డి ప్రతినిధి, జులై 12 (సిరి న్యూస్):** తెలంగాణ స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ గచ్చిబౌలి బాలయోగి స్టేడియంలో ఈనెల 19,20 తేదిలలో 10వ తెలంగాణ జూనియర్, సబ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ స్విమ్మింగ్ కాంపిటీషన్స్ నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఉమేష్ తెలిపారు. రాష్ట్రస్థాయిలో పాల్గొనేందుకు జిల్లాల వారీగా సిమ్మర్స్ ని ఎంపికలు నిర్వహించవలసిందిగా జిల్లా ఇన్చార్జిలకు ఆదేశించారు. అందులో భాగంగా సంగారెడ్డి పట్టణ కేంద్రంలో డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ స్విమ్మింగ్ పూల్ లో జూనియర్, సబ్ జూనియర్ స్విమ్మింగ్ సెలక్షన్ ట్రయల్స్ జూలై 14 సోమవారం ఉదయం 9:00 గంటలకు నిర్వహించనున్నట్లు సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ శేషు కుమార్ తెలిపారు.అర్హత కలిగి పోటీలలో పాల్గొనే వారందరూ ఎస్ ఎఫ్ ఐ, ఐడి కలిగి ఉండాలని అదేవిధంగా తమ వెంట ఆధార్ కార్డ్, జనన ధృవీకరణ పత్రం, పాస్‌పోర్ట్ సైజు ఫోటో తీసుకురావాల్సిందిగా తెలిపారు.

# సాయిబాన్‌పేట గ్రామంలో మొదలైన స్థానిక సంస్థల పోరు

- నేనంటే నేను నాయకుల సందడి
- సర్పంచ్ బరిలో ఏడుగురు పోటాపోటీ



**ఆందోల్ జూలై 12 (సిరిన్యూస్) :** అందోల్ మండల్ సాయిబాన్ పేట గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికలు పోరు మొదలైంది. రిజర్వేషన్లు రాకముందే ఎస్సీ నాయకులు, బీసీ నాయకులు,నేనంటే నేను అని సందడి చేస్తున్నారు. కాంగ్రెస్ నుంచి దామోదర్ రాజనర్సింహ ఆశీస్సులు నాకు ఉంటాయని కాంగ్రెస్ నాయకులు అన్నారు. బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆశీస్సులు మాకు ఉంటాయని బిఆర్ఎస్ నాయకులు రెండు పార్టీల వాళ్లు నేనంటే నేను అని రసవతరంగా ఎన్నికల వేడి మొదలైంది. కాంగ్రెస్ నుంచి బరిలో ఎస్సీ రిజర్వేషన్ వస్తే కొండిమొగులయ్య, జెల్ల పోచయ్య,బీసీ రిజర్వేషన్ వస్తే మల్లేశం యాదవ్ , సరేపల్లి శివకుమార్ బరిలో మేము ఉంటామని అన్నారు. బిఆర్ఎస్ నుంచి మళ్లీ ఎస్సీ రిజర్వేషన్ వస్తే బరిలో మాజీ సర్పంచ్ పడుమటి నర్సమ్మ, బీసీ రిజర్వేషన్ వస్తే గడ్డం శంకర్ బరిలో ఉన్నామని అన్నారు. ఓసి రిజర్వేషన్ వస్తే కాంగ్రెస్ నుంచి ప్రీతం రెడ్డి , బిఆర్ఎస్ నుంచి నాగిరెడ్డి బరిలో ఉంటామని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సాయిబాన్ పేటలో రసవత్తరంగా ఎన్నికల వేడి మొదలైంది మరి ఈ గ్రామపంచాయతీకి రిజర్వేషన్ అనుకూలంగా ఏది వస్తాయి అనేది వేచి చూడాలని గ్రామ ప్రజలు ఎదురుచూస్తున్నారు.

# అత్తను హత్య చేయించిన అల్లుడు

- ఇన్సూరెన్స్ డబ్బుల కోసమే ఘాతుకం



**సిద్దిపేట కలెక్టరేట్, జూలై 12 (సిరిన్యూస్):** పోలీస్ కమిషనర్ అనురాధ కేసు వివరాలు తెలియపరుస్తూ,తొగుట మండలం పెద్దమసాన్ పల్లి కి చెందిన తాళ్ళ వేంకటేష్ తండ్రి మ్మల్లయ్య, ఈనెల 7న తన అత్తమ్మ అయిన తాటికొండ రామవ్వను,ఏదో గుర్తు తెలియని వాహనం ఢీకొని చంపి వెళ్ళిందిని దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు పరిచి విచారణ ప్రారంభించిన తొగుట ఎస్ఐ రవి కాంత్ రావు, సిబ్బందితో రెండు టీమ్స్ ఏర్పాటు చేసి కేసు దర్యాప్తు ప్రారంభించారని,కేసు దర్యాప్తులో భాగంగా సీసీ కెమెరాలు, టెక్నాలజీ ఉపయోగించి అల్లుడైన తాళ్ల వెంకటేష్ ను విచారించగా జరిగిన సంఘటన మొత్తం తెలియపరిచినాడని,ఏదైనా వెహికల్ తో తన అత్తమ్మను గుద్ది గుత్తి చంపేసి ప్రమాదవశాస్తూ రోడ్డు ప్రమాదంలో మరణించిందని నమ్మించి ఇన్సూరెన్స్ డబ్బులు మొత్తం తీసుకుందామని ఒక పథకం ప్రకారం తన ఒక్కడి వల్ల ఇది కాదని భావించి, ఒకరోజు తాళ్ళ వెంకటేష్, తాళ్ల కరుణాకర్ దగ్గరకి వెళ్లి పై విషయం చెప్పి మా అత్తమ్మని నువ్వు కారుతో గుద్ది చంపితే ఇన్సూరెన్స్ మనం క్లేమ్ చేసుకోవచ్చు అని ఈ పథకం వేశారని.. పోలీసులు తమదైన చేలులో విచారించేసరికి నిజం ఒప్పుకున్నారని కమిషనర్ తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం



• చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**దౌల్తాబాద్, జూలై 12 (సిరిన్యూస్) :** అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన చెక్కులను దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి శనివారం పంపిణీ చేశారు. హైమద్ నగర్ లో జరిగిన కార్యక్రమంలో 7 మంది లబ్దిదారులకు చెక్కులను అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేలాది మంది పేద,మధ్య తరగతి ప్రజలకు సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పడాల రాములు,మండల ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బండారు లాలు,కర్నాల శ్రీనివాస్ రావు, దశరథ్ రెడ్డి, ఆది వేణుగోపాల్,టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి,ఆత్మ కమిటీ డైరెక్టర్ సూరంపల్లి ప్రవీణ్,పడాల మల్లేశం,ఎర్రయ్య,మల్లారెడ్డి,బాలశేఖర్ రెడ్డి, పంచమి వినోద్,రామస్వామి,బొర్రోళ్ళ స్వామి, యాదగిరి,శ్రీనివాస్ గౌడ్,రమేష్,ఆంజనేయులు గౌడ్,యేసు తదితరులున్నారు.

## ఘనంగా ఆది జాంబవంతుని జయంతి



**సిద్దిపేట రూరల్, జూలై 12 (సిరిన్యూస్) :** మాదిగ జాగృతి సంఘం (ఎం జె ఎస్) సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో... ఘనంగా ఆది జాంబవంతుని జయంతి పండుగ నిరవించారు. ఆది జాంబవ మహారాజు జయంతి సందర్భంగా స్థానిక ప్రెస్ క్లబ్ లో శుక్రవారం రాత్రి ఆ మహనీయుడి చిత్రపటానికి ముఖ్య అతిథిలచే జ్యోతి ప్రజ్వలన, మహిళలచే దీపారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాదిగ జాగృతి సంఘం జిల్లా కన్వీనర్ వేముల మల్లికార్జున్ మహారాజ్ మాట్లాడుతూ కామధేనువు పుట్టక ముందు, కల్పవృక్షమూ పుట్టకముందు, నారాయణుడు పుట్టక ముందు, నవ గ్రహాలు పుట్టక ముందు, ముప్పది మూడు కోట్ల మంది దేవతలు పుట్టకముందు, బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులూ పుట్టకముందు, స్వయంభువుడై వెలసిన, మానవ సమాజ సృష్టి కర్త, ఆది దీపం, ఆది దేవుడు, జంబూద్వీప రాజ్య నిర్మాత ఆది జాంబవ మహారాజ్ అని కొనియాడారు.

# స్థానిక ఎన్నికలపై యువత ఫోకస్




- సర్పంచ్ గా పోటీ చేసేందుకు ఆసక్తి
- రిజర్వేషన్ల ఖరారుపై ఎడతెగని ఉత్కంఠ
- పంచాయతీ ఎన్నికలపై గ్రామాల్లో కొనసాగుతున్న చర్చ
- పార్టీలకు తలనొప్పిగా మారిన యవకుల పోటీ

**హత్నూర, జులై 12 (సిరి న్యూస్)** ః రా జకీయాలంటే పెద్దగా ఆసక్తి చూపని యువతలో ప్ర స్తుతం మార్పు కనిపిస్తుంది. రాజకీయాల్లోకి రావ డానికి యువత మక్కువ చూపుతున్నారు. అందుకు పంచాయతీ ఎన్నికలను అవకాశంగా మలుచుకో వాలని ఎంతో మంది యువకులు భావిస్తున్నారు. అటు రాజకీయ హోదాను అనుభవించేందుకు, అదే సమయంలో ఇటు ప్రజా సేవ చేయొచ్చన్న ఆలోచనతో చాలా మంది యువ నేతలు పంచాయతీ ఎన్నిక లకు సన్నద్ధమవుతున్నారు. ఊరిలో అధికారం చెలాయించవచ్చనే భావనతో ఎంతో మందిసర్పంచ్ పదవి పై ఫోకస్ చేశారు. దీంతో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువకులదే హవా స్పష్టంగా కనిపించే అవకాశముంది.సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్ లో పోటీకి ఆసక్తి చూపుతున్న యువకులు ఇప్పటికే కద నరంగంలోకి దూకేశారు. నిత్యం జనంలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించారు. ప్రజల్లో గుర్తింపు పొందేందుకు శతవిధాలుగా ప్రయత్నిస్తున్నారు.* మరోవైపు, పల్లెల్లోని సీనియర్ నాయకులు, మాజీ సర్పంచులు, ఓటర్లను ప్రభా వితం చేసే నేతలను కలుస్తున్నారు. కానీ, ఎక్కడా తమ మనస్సులో మాట బయట పెట్టడం లేదు. రిజర్వేషన్ తమకు అనుకూలిస్తుందో, లేదోనని ఆశావహులను ఆందోళనకు గురిచేస్తుండడమే అందుకు కారణం. రిజర్వేషన్ కలిసొస్తే అప్పుడు నేరుగా రంగంలోకి దిగాలని భావిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడక ముందే పోటీల్లో ఉండాలని అటు యువత ఇటు పలు పార్టీల రాజకీయ నాయకులు ఇప్పటినుంచి ప్రయత్నాలు మొదలు పెట్టారు. గతంలో పోలిస్తే ఎన్నడూ లేని విధంగా ఈసారి యువతరాజకీయా ల్లోకి రావడానికి అదేవిధంగా సర్పంచ్ పదవిపై పోటీ చేసేందుకు ఎక్కువ




మక్కువ చెపుతుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో అటు రూలింగ్ లో ఇది ప్రతిపక్షంలో ఎక్కువగా కనిపిస్తున్నది. యువ లీడర్లే గ్రామంలో ఇప్పటికే రాజకీయ నాయకులు లోలోపల ప్రచారాలు చేపట్టారు అనే ఊహగణాలు వెల్లువెత్తుతున్నాయి.

### రిజర్వేషన్ల పై కొనసాగుతున్న ఉత్కంఠ

ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్లపై ప్రభుత్వం త్వరలో కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. గతంలో కేసీఆర్ ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టం ప్రకారం, 2019లో అమలు చేసిన రిజర్వేషన్లను పదేళ్లపా టు కొనసాగించాలని నిబంధన ఉంది. అంటే, ఒక గ్రామంలో వరుసగా రెండు సార్లు జరిగే సర్పంచ్ ఎన్నికలకు ఒకే రకమైన రిజర్వేషన్ అమలులో ఉంటుంది. అయితే, ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రిజర్వేషన్లను కొన సాగిస్తుందా, లేదా కొత్త రిజర్వేషన్లు ప్రకటిస్తుందా అనే ప్రశ్న ఆశావాహుల్లో ఉత్కంఠ రేపుతోంది. ప్ర స్తుతం మహిళలకు 50శాతం స్థానాలు కేటాయిం చడంతోపాటు, సామాజిక వర్గాల వారీగా రిజర్వే షన్లు అమలులో ఉన్నాయి. దీంతో రాజకీయంగా ఎదగాలనుకునే యువత ఎటూ తేల్చుకోలేకపో తున్నారు. పోటీకి ఆసక్తి ఉన్నా తమ మనసులోని మాటను బయట పెట్టడం లేదు. అవకాశమొస్తే మాత్రం బరిలోకి దిగి అదృష్టాన్ని పరీక్షించుకోవాలని భావిస్తున్నారు. ఖరీదైన ఎన్నికలుగా మారిన స్థానిక పోరు ఈ రోజుల్లో ఎన్నికల్లో పోటీ చేయాలంటే చాలా ఖరీదైన అంశం. యువతలో పోటీ చేయాలనే ఆలోచన ఉన్నప్పటికీ ఆర్థిక బలం సరిపోకపో వడంతో వెనకడు వేస్తున్నారు. గ్రామానికి సేవ చేయాలనే లక్ష్యంతో ఎన్నికల్లో బరిలో నిలవాలని యువత ఆలోచిస్తున్న. అర్ధికపరమైన అంశాలు అడ్డుపడుతున్నాయి గ్రామ రాజకీయాలు మరింత శక్తివంతంగా మారుతున్న తరుణంలో పోటికి ఆర్థిక బలం లేని యువత వెనకడుగు వేయాల్సిన పరిస్థితి నెలకొంది. నామినేషన్ ప్రారంభం నుండి ఎన్నికల ఫలితాల వరకు అన్ని ఆర్థిక పరమైన అంశాలతో కూడుకున్నవే దీంతో డబ్బులు లేక చాలామంది యువత ఎన్నికల్లో పోటీ చేయడం లేదు.సర్పంచ్ ఎన్నికల్లో పార్టీల మద్దతు కోసం ప్రయత్నం చేస్తున్నారు. పార్టీల మద్దతు లేకున్న ఇండిపెండెంట్ గా పోటీ చేయాలనే ఆలోచనలో యువత ఉంది. కొంత మంది యువకులు తమకు అవకాశం ఇవ్వని యెడల రెబల్ అభ్యర్థులుగా బరిలో ఉండే అవకాశాలు లేక పోలేదు. ఇలాంటి పరిణామాలు చోటు చేసుకుంటే, ఆయా పార్టీ అభ్యర్థుల గెలుపు ఓటములను ప్రభావితం చేసే పరిస్థితి నెలకుంటుంది. ఏదిఏమైన ఎన్నికల్లో ఆర్థికపరమైన అంశాలు వారిని కలవరపెడుతున్నాయి. యువత రాజకీయాల్లోకి రావాలని, యువతే భవిష్యత్తు రాజకీయాలకు మార్గ నిర్దేశకులుగా నిలవాలని పలువురు చెబుతున్న ఆర్థికబలం వారిని వెనక్కి లాగుతుంది.

### పార్టీలకు తలనొప్పిగా మారిన యవకుల పోటీ

మండలం లో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు రసవత్తరంగా మారే సూచనలున్నాయి. సర్పంచ్ ఎన్నికల్లో పార్టీల గుర్తులతో పోటీ జరగకపోయినా, ఆయా రాజకీయ పార్టీలు తమ అభ్యర్థు లను ఆన్అఫిషియల్గా ప్రకటించడం అనవాయి తీగా వస్తోంది. అయితే, ఈసారి పరిస్థితి పూర్తిగా భిన్నంగా కనిపిస్తోంది. ఇప్పటికే అనేక మంది ఆశా వాహులు ప్రత్యర్థులకు సవాల్ విసురుతూ బహిరం గంగా తమ బలాన్ని ప్రదర్శిస్తున్నారు.నేనే పోటీ చేస్తా' అంటూ నామినేషన్కు ముందే తమ అభ్యర్థి త్వాన్ని ఖరారు చేసుకున్నట్లు ప్రచారం చేసుకోవడం పార్టీలకు తలనొప్పిగా మారింది. దీంతో గెలుపుగు ర్రాన్ని గుర్తించి అధికారికంగా పార్టీల తరపున అభ్య ర్దిని ఖరారు చేయడం పెద్ద సవాల్గా మారింది. ఈ పరిస్థితిని ప్రత్యర్థి పార్టీల నేతలు తమకు అనుకూ లంగా మార్చుకునే అవకాశముందని రాజకీయ యువ నాయకత్వానికి పట్టం కట్టాలి ,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువ నాయకత్వాన్ని ప్రోత్సహించాలి. ప్రస్తుతం రాజకీయాల్లో యువత భాగస్వామ్యం పెరిగింది. మారుతున్న కాలానికి అనుగుణంగా నవతరం నాయకత్వానికి అవకాశమిస్తే గ్రామాల అభివృద్ధి వేగంగా జరుగుతుంది. ప్రతి ఎన్నికలోనూ అనుభవం ఉన్నవారికి అవకాశాలు లభిస్తాయని, ఇది కొనసాగితే యువతలో నిరుత్సాహం పెరిగే ప్రమాదం ఉంది గ్రామ పంచాయతీలు, మండల పరిషత్తులు, జెడ్పీ స్థాయిలో కొత్తవర్గాలకు ప్రాధాన్యత ఇచ్చి, వారు తమ పరిపాలనా సత్తా చూపే అవకాశం కల్పించాలి. అలాగే, అభ్యర్థుల ఎంపికలో పారదర్శకత పాటించి, యువతకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా పార్టీల నిర్ణయాలు ఉండాలి. ఈసారి స్థానిక సంస్థల ఎన్నికలు కీలకంగా మారుతున్న నేపథ్యంలో యువనాయకులకు పట్టం కట్టే సమయం ఆసన్నమైంది.

### గ్రామంలో ప్రజల సవాల్...

అధికారం , పదవికోసం గెలవాక ముందు ప్రజల మద్యలో ఉండి, గెలిచిన తరువాత ప్రజల సమస్యల కోసం ప్రజలు అడిగిన,చెప్పిన వినకుండా సొంత అవసరాల కోసం పనిచేసే సర్పచ్,వార్డు మెంబర్ మాకు అవసరం లేదని అన్నారు. ప్రతి క్షణం ప్రజల , ఊరు సమస్య కు ముందు ఉండే లీడర్ సర్పచ్ గా, వార్డ్ మెంబర్ గా పోటీ చేయాలి. అనునిత్యం అన్ని వర్గాలకు ,అన్నికుల లకు,మతాలకు కలుపుకు పోయే నాయకుల డిల ఉండాలని సవాల్ చేస్తున్నారు .

### యువత వివరిస్తూ..

ఇప్పుడు ఉన్న యువ నాయకులు ఇప్పుడు వచ్చిన వారు కాము మేము ఎంతో యంగ్ ఏజ్ లో వచ్చినము. ఇప్పటికీ సరి అయిన అవకాశాలు దొరకడం లేదు. మా యువతను రాజకీయం లో సీనియర్ లు తొక్కేస్తున్నారు. జెడ్పీటీసీ, ఎం పి పి , సర్పచ్ లాంటి సీనియర్ నాయకులు పదవులు ఆశించడం పదవి పైన ఎంత వ్యామోహమో తెలుస్తుంది .ఇకనైనా మా యువకులకు అవకాశం ఇవ్వాలని వివరిస్తున్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.